**ANDHRA JYOTHI**
13 MAY 2020

## జీతాల కోసం విధుల బహిష్కరణ

యానాం, మే 12: నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో యానాం మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించారు. జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, కరోనా వైరస్ ఉన్నా ప్రాణాలను లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తుంటే జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి జీతాలు ఇవ్వాలని వారు కోరారు.



యానాంలో ఆందోళన చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

**యానాం:** యానాం చాంబర్ అఫ్ కామర్స్ కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు, కుమార్తె డాక్టర్ స్నిగ్ధ నేతృత్వంలో యానాంలో 550మందికి నిత్యావసరాల కిట్లు పంపిణీ చేశారు.

**ENADU**
13 MAY 2020

**యానాం:** యానాంలోకి వచ్చే ప్రవేశ మార్గాల్లో మూడంచెల తనిఖీని కఠినంగా అమలుచేస్తున్నారు. పొట్టిశ్రీరాములు వారధి, వైఎస్ఆర్ చెక్‌పోస్టుల వద్ద ఒక వాహనం వచ్చేవిధంగా బారికేడ్లను ఏర్పాటుచేశారు.

**యానాం:** యానాం పురపాలకసంఘం నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం విధులు బహిష్కరించారు. జీతాలను నెలాఖరుకు చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో విధులకు హాజరయ్యారు.

**SAKSHI**
13 MAY 2020

## జీతాల కోసం ఆందోళన

యానాం: ఐదు నెలల బకాయి జీతాలను తక్షణం విడుదల చేయాలంటూ యానాం మున్సిపల్ శానిటరీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు జీతాలు లేకుండా పనిచేస్తున్నామన్నారు. ఈమేరకు మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజకు వినతిపత్రం అందజేశారు.

## నేటి నుంచి దుకాణాలు తెరిచే వేళల్లో మార్పులు

యానాం: నియోజకవర్గ పరిధిలో వ్యాపార సంస్థలు తెరిచే సమయ వేళల్లో బుధవారం నుంచి మార్పులు చేసినట్టు ఆ విధంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే తెరుస్తారని మంగళవారం ఆర్‌ఏఓ శివరాజ్‌మీనా తెలిపారు.

**ANDHRA PRABHA**
13 MAY 2020

## వేతనాల కోసం మున్సిపల్ సిబ్బంది ఆందోళన

**యానాం, ప్రభన్యూస్ :** యానాం మున్సిపల్ శానిటరీ సిబ్బందికి గత ఐదు నెలల నుండి వేతనాలు ప్రభుత్వ అందించకపోవడంతో విధులను బహిష్కరించి సిబ్బంది ఆందోళన చేపట్టారు. స్థానిక త్యాగరాజ వీధిలో గల మున్సిపల్ శాఖ వద్ద సిబ్బంది హాజరు పట్టీలోని సంతకాలు చేసి విధులను బహిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి ఆందోళన చేపట్టారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఐదు నెలల వేతనం అందించే విధంగా చర్యలు చేపట్టాలని తిండి లేకుండా విధులు నిర్వహించలేమని సిబ్బంది పేర్కొన్నారు.



**PRAJA SAKTHI**
13 MAY 2020



ఆందోళన చేపట్టిన మున్సిపల్ సిబ్బంది

## మున్సిపల్ సిబ్బంది విధులు బహిష్కరణ

**యానాం :** మున్సిపాల్టిలో పనిచేస్తున్న శానిటరీ సిబ్బందికి ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. స్థానిక త్యాగరాజ వీధిలోని మున్సిపల్ శాఖ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజకు వినతిపత్రం అందజేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఐదు నెలల వేతనం మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## దరఖాస్తులు స్వీకరణ

**యానాం :** కేంద్ర సబ్సిడీ పథకం ఎస్ఎంఎ కింద సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్రాలను పొందటానికి యానాం ప్రాంతంలోని అర్హతగల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు వ్యవసాయ శాఖ డిడి కె.శివ మురుగన్ తెలిపారు. ట్రాక్టర్, పవర్ టిల్లర్, సాంప్రదాయిక పనిముట్లు మొదలైనవాటిని సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు.

**PRAJA SAKTHI**
13 MAY 2020

## వ్యాపార వేళల్లో మార్పులు

**యానాం :** పుదుచ్చేరి ప్రభుత్వ ఆదేశాల మేరకు యానాం పరిధిలో వ్యాపార సంస్థలు తెరిచే వేళల్లో బుధవారం నుంచి మార్పులు చేసినట్లు ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకే షాపులు తెరవాలని, ఈ మార్పును గమనించాలని తెలిపారు. మెడికల్ షాపులు, పాల దుకాణాలూ 24 గంటలు తెరిచే ఉంటాయన్నారు.